# పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ

**పత్రికా ప్రకటన** **తేది.28.10.2021.**

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విజయవాడ పి.డ.బ్ల్యూ.డి. గ్రౌండ్స్ నందు పోలీస్ సాంస్కృతిక వాయిద్యాల (పోలీస్ బ్యాండ్) ప్రదర్శన

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో అసువులు బాసిన వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీసు అమర వీరుల అత్యున్నత త్యాగనిరతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న **"పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం"** జరుపుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌ॥ డి.జి.పి. శ్రీ డి.గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు ది.21.10.2021వ తేదీ నుండి ది.31.10.2021వ తేదీ వరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలను వివిధ అంశాలపై రూపొందించిన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ది.28.10.2021వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పి.డ.బ్ల్యూ.డి. గ్రౌండ్స్ నందు పోలీస్ సాంస్కృతిక వాయిద్యాలు (పోలీస్ బ్యాండ్) ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వక్తగా వ్యవహరించి నడిపించిన గుంటూరు రూరల్ ఎస్.పి. శ్రీ విశాల్ గున్ని, ఐ.పి.ఎస్., గారు మరియు శ్రీమతి బాలకృష్ణ అస్వత్ గారు వ్యవహరించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర డి.జి.పి. శ్రీ డి.గౌతమ్ సవాంగ్, ఐ.పి.ఎస్., గారు హాజరు కాగా బ్రాస్ బ్యాండ్ మరియు ఫైర్ బ్యాండ్ బృందాలు చక్కటి లయబద్ధమైన సాంస్కృతిక పోలీస్ వాయిద్యాల ద్వారా దేశ భక్తి గీతాలు, సినీ పాటలు, పోలీస్ గీతాలను ప్రదర్శించగా అక్కడకు విచ్చేసిన ఆహుతులను అలరించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ డి.గౌతమ్ సవాంగ్, ఐ.పి.ఎస్., గారు మాట్లాడుతూ.... పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల నేపథ్యంలో పోలీస్ సిబ్బంది సమాజంలో చేస్తున్న సేవలు, వారి విధులు, ఆయుధాలు వంటి వాటిని అన్ని యూనిట్లలో ఓపెన్ హౌస్ ద్వారా ప్రదర్శించి చూపించడం జరిగిందని, పోలీస్ సిబ్బంది ఎండనకా, వాననకా, చలిఅనకా పండగలు, ఉత్సవాల సమయంలో అందరూ కుటుంబసభ్యులతో గడుపుతుంటే పోలీస్ వారు, అను నిత్యం సమాజసేవకు వారి కుటుంబాలకు దూరంగా ఉంటూ రోడ్ల మీద విధులు నిర్వహిస్తున్నారని, పోలీస్ సిబ్బంది వారి కుటుంబసభ్యులతో గడపడానికి ఈ బ్యాండ్ బృందాల ప్రదర్శన నిర్వహించడం జరిగిందని, పోలీసులకు రక్షణ మాత్రమే కాకుండా కల్చరల్ అంశాలు కూడా తెలుసునని, ఆంధ్రప్రదేశ్ పోలీస్ బ్యాండ్ చాలా మార్పు వచ్చిందని, దేశ రక్షణ బలగాలకు బ్యాండ్ అనేది ఎంతో ప్రత్యేకమైనదని, ప్రతి రక్షణ బలగానికి ఒక్కో ప్రత్యేక గేయం ఉంటుందని, అవి ఆ బలగాల యొక్క ప్రత్యేకతను చాటుతాయని, ఆంధ్రప్రదేశ్ పోలీస్ వారు నిర్వహించే బ్యాండ్ ప్రదర్శన అద్భుతముగా ఉందని, క్రిందటి సంవత్సరం కంటే ఈ సంవత్సరం చాలా మెరుగ్గా ప్రదర్శించారని, బ్యాండ్ బృంద సభ్యులకు డి.జి.పి. గారు అభినందనలు తెలిపారు. విధినిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసులకు ఈ విధంగా నివాళులు అర్పిస్తున్నామని, కోవిడ్ సమయంలో ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేశారని, చాలా మంది పోలీసువారికి కోవిడ్ బారినపడి మరణించారని, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు.

ఈ సందర్భంగా కోవిడ్ సమయంలో ముందుడి ఆర్థికంగా సహాయ సహకారాలు అంధించిన ఎస్.బి.ఐ. బ్యాక్ మేనేజర్ శ్రీ విల్సన్, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ మేనేజర్ వెంకటేశ్వరరావు, యాక్సెస్ బ్యాంక్ సర్కిల్‌హెడ్ శ్రీ హరినాద్ గార్లకు మరియు కోవిడ్ సమయంలో 24×7 అందుబాటులో ఉండి వారి సలహాలు, సేవలంధించిన డా॥ సుమిత్రా శంకర్, డా॥ పూజిత, డా॥ మనోజ్ఞ గార్లకు మరియు బ్యాండ్ బృందాలు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ శ్రీ కె.వి.ప్రేమ్‌జిత్, న్యావీ బ్యాండ్ మాస్టర్ శ్రీ సి.హెచ్.సాంబశిరావు, ఆంధ్రప్రదేశ్ పోలీస్ బ్యాండ్ మాస్టర్ ఏ.ఆర్.ఎస్.ఐ. శ్రీ కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ పోలీస్ బ్యాండ్ మాస్టర్ ఏ.ఆర్.ఎస్.ఐ. శ్రీ శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ పోలీస్ బ్యాండ్ మాస్టర్ ఏ.ఆర్.ఎస్.ఐ. శ్రీ జి.వి.ఎస్.సుబ్బారావు (ఫైర్ బ్యాండ్) వారికి డి.జి.పి గారు సర్టిఫికెట్స్ మరియు జ్ఞాపికలు అందచేశారు. అనంతర పోలీసుల అమరుల పేర్లతో ఏర్పటు చేసిన స్తూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో డి.జి.పి.లు శ్రీ సురేంద్ర బాబు, ఐ.పి.ఎస్., ఏ.ఆర్.అనురాధ, ఐ.పి.ఎస్., లా&ఆర్డర్ అడిషనల్ డి.జి.పి. శ్రీ రవిశంకర్ అయ్యన్నార్, ఐ.పి.ఎస్., ఏ.పి.ఎస్.పి. బెటాలియన్ అడిషనల్ డి.జి. డా॥ శ్రీ శంఖబ్రతా బాగ్చి, ఐ.పి.ఎస్., గారు, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు, రిటైడ్ ఐ.పి.ఎస్., ఓ.ఎస్.డి. శ్రీ రామకృష్ణ గారు, రిటైడ్ ఐ.పి.ఎస్., శ్రీ హరికుమార్, ఐ.పి.ఎస్., శ్రీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్, కృష్ణాజిల్లా ఎస్.పి. శ్రీ సిద్ధార్ధ్ కౌసిల్, ఐ.పి.ఎస్., అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, సి.ఎస్.డబ్ల్యూ. డి.సి.పి. కుమారి ఉదయరాణి, 6వ ఏ.పి.ఎస్.పి. బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి అజిత గారు మరియు ఐ.పి.ఎస్., అధికారులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --